


## అడల్ట్స్ ఓన్లీ!

# మనకోరూలు

-తంగెళ్ల శ్రీదేవి రెడ్డి

అతడు

మనోహర్! అతని నరనరానా విరహజ్వాల!

రాత్రి పది గంటలైంది.

నెమ్మదిగా లేచి బిగించిన బోల్టుని తీసి తలుపుల్ని బార్లా తెరిచాడు.

వెళ్ళి పక్కపోర్షన్ తలుపుతట్టాడు.

సరిగ్గా నిమిషం తర్వాత...

తలుపు తెరుచుకుంది.

కళ్ళింతచేసి చూశాడు.

నాజూకుగా ప్రవహిస్తున్న నయాగరా జలపాతంలా ట్రాన్స్‌పరెంట్ నైటీలో ఒంపుసొంపుల్ని గుప్పిస్తూ ఏంటన్నట్టుగా చూస్తూ నిలబడి వుందామె.

అపర్ణ!

అపరంజిబొమ్మలా వుంది. అందాల భరిణలా నిలబడి వుంది.

''అ...'' అతడేదో అనబోతూ తడబడ్డాడు.

''ఏం కావాలి?'' స్వీటుగా అడిగింది. కాదు, ఆమె కంఠమే అంత.

''నా....కు..'' రక్తిగా రగిలే రసమాధుర్యపు ఆనందానికి లోనై అసలు సంగతి మరిచిన అపర మన్మధుడిలా అతడు తడబడ్తున్నాడు.

నవ్విందామె.

మృదువుగా..అతి సరళంగా..!

ఎటూ తేల్చుకోలేని వాడిలా అతడు తడబడ్తూనే వున్నాడు.

''చెప్పండి'' సుకుమారంగా అంది.

''ఆ..'' తొట్రుపడి ''ప్రభు వున్నాడా?'' అడిగాడు.

సెలయేరులా గలగలా నవ్వింది.

చిత్రంగా చూశాడు.

''ఉదయం మీరేకదా, టూర్ వెళ్తున్న ప్రభుకి రైల్వేస్టేషన్ దాకా స్కూటర్‌పై లిఫ్ట్ ఇచ్చింది'' నవ్వుతూనే చెప్పింది.

మాటలు దొరక్క ఏదో ఒకటి అన్నట్టుగా మాట్లాడిన అతగాడు, పొరపాటైనట్టుగా చిన్నగా తలని కొట్టుకున్నాడు.

''ఇంతకీ ఎందుకొచ్చినట్టు?'' అతి సాధారణంగా అడిగింది.

''ఏం లేదు..సుధకి ఫోన్ చేయాలి''

''మీ ఇంట్లో ఫోన్..?''

''ఏంటో..సాయంత్రం నుంచి ఏ నంబర్‌కి చేసినా ఎంగేజ్ వస్తోంది''

''రండి'' దారి తొలగిందామె.

స్వప్నాల మాటు సుందర దృశ్యాల్ని ఊహించుకుంటూ లోపలికి వచ్చాడు.

ఆమె తలుపు దగ్గరే నిలబడి వుంది.

''మీ నిద్రని డిస్టర్బ్ చేశానేమో...'' ఫోన్ దగ్గరకి వెళ్ళకుండానే అన్నాడు.

''ఏం లేదులెండి'' చిరునవ్వుగా అందామె.

చిరునవ్వు!

ఆ చిరునవ్వే తనని రెచ్చగొడ్తోంది.

తమాయించుకోలేక పోయాడు.

ఎగిసిపడ్తున్న కాంక్షాజ్వాలల్లో రగులుతున్న మోహపుఝురులు అతడ్ని నిలువునా చుట్టేస్తూ ఉసిగొల్పుతుంటే ఆగలేనివాడిగా ఆమెకి సమీపంగా వచ్చాడు కలలోలా.

ఆమె ఉలిక్కిపాటుగా వెనకడుగు వేసింది.

''మీరు నన్ను చూసి ఎప్పుడూ నవ్వుతారు'' హడావిడిగా అన్నాడు.



**సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధకే! శరణ్యే త్ర్యయంబకే దేవి నారాయణి నమోస్తుతే!!**

''అవును ఏం?'' భృకుటి ముడి చింది.

''ఎందుకు నవ్వుతారు?''

''మీరు మంచివారిలా తోస్తారు''

''కాదు''

''అదేం?''


''నేను మీకు నచ్చాను'' అతడి గొంతులో అదోరకమైన ఆవేశం.

''అవును నచ్చారు!'' కనురెప్పలు ఆర్పి తీసింది ఆమె.

''నిజంగానా?''

''యస్''

''అయితే ఇంకేం...'' ఆమె భుజంపై చేయివేయబోయాడు.




A కార్టూన్

''ఏంటిది?'' మరో అడుగు వెనక్కివేస్తూ తోసింది అతడ్ని.

''అపర్ణా ప్లీజ్..'' నిగ్రహించుకోలేక పోయాడు.

''ఏం మనోహర్? మీరు నాకు అర్థం కావడం లేదు. మీ భార్యకు ఫోన్ చేస్తానన్నారు. ఏదేదో మాట్లాడుతున్నారు. అసలు మీకివాళ ఏమయ్యింది? పిచ్చి పట్టిందా?''

''అవును అపర్ణా...నాకు పిచ్చి పట్టింది''

''అయితే డాక్టర్‌కి ఫోన్ చేస్తాను'' ఫోన్ దగ్గరికి వెళ్ళబోయింది.

''వద్దు'' వారించాడు.

''ఏం?''

''నా పిచ్చి తగ్గాలంటే డాక్టర్ కాదు అపర్ణా! నువ్వు కావాలి''

సూటిగా..సూదిమొనలా..శూలంలా...ఎదలోతుల్లోకి చొచ్చుకుపోయిన అతడి మాటకి ఆమె స్తంభించిపోయింది.

స్థాణువులా నిలబడి అతడ్నే చూస్తోంది.

అతడిలో మార్పు లేదు.

అతడి పెదిమలపై అదే నవ్వు...

అతడి కళ్ళల్లో అదే కోరిక..

అతడి వదనంలో అదే భావం...

''వెళ్ళిపొండి'' స్థిరంగా చెప్పింది తనని తాను కాసేపటికి సంభాళించుకుంటూ.

''నచ్చాను అన్నావు'' గొణిగాడు.

''యస్! నచ్చావు...నచ్చావు..నచ్చావు..'' ఆవేశంగా అని, ''ప్రియుడిగా కాదు, మనిషిగా...మంచి మనసున్న సాటి మనిషిగా'' ఎక్కడో ఓ మూలన వణికిపోతూ చెప్పింది.

అతడు విన్పించుకోలేదు.

మెరుపులా వెళ్ళి తలుపుల్ని బిగించి ఆమెని బలవంతం చేయబోయాడు.

ఆమె పెనుగులాడసాగింది. అతడు రెచ్చిపోతున్నాడు. ఆమె తప్పించుకోడానికి ప్రయాసపడుతోంది.

చివరికి...

నైటీనీ చించేశాడు.

బ్రా... పెట్టికోట్..ఆమె శరీరాన్ని అర్ధనగ్నం చేసి చూపెడుతుంటే వెర్రివాడైపోయాడు.

ఆమె శిఖర ద్వయం మత్తెకించే మొగలి మొనల్లా-

ఆమె జఘనం మైమరిపించే మరువపు కాడలా-

సన్నని పెట్టికోట్‌లోంచి అస్పష్టంగా కన్పిస్తున్న అందాలు వేడెక్కించే వెర్రివాన తాలూకు తొలకరి తడుపులా-

అలా...అలా...అతడ్ని ఉద్రేక పరుస్తుంటే ఆబగా ఆమెని అల్లుకోబోయాడు.

ఆమె రెప్పపాటుగా అతడ్ని తప్పించుకుని పరుగెట్టుకెళ్ళింది లోపలికి.

వెనుకే పరుగెత్తాడు.

ఆమె బెడ్‌రూం లోపలికి పరుగెత్తింది.

అనువైన జాగాలోకి వెళ్ళిందనుకుంటూ అతడూ వెళ్ళబోయాడు.

ఆమె అవకాశం ఇవ్వలేదు.

అతడు దూసుకువచ్చే లోపే తలుపుల్ని వేసుకుంది.

బలంగా త్రోశాడు.

ఆవేశం కొద్దీ త్రోశాడు.

వేటగాడి గురిని తప్పించుకున్న పావురంలా ఆమె లోపల బిక్కుబిక్కుమంటూ కూర్చుంది.

అతడు తలుపుల్ని తోస్తూనే వున్నాడు.

ఐదు నిమిషాల తర్వాత....

అతడిలో సహనం చచ్చింది. నిస్సహాయత నిదురలేచింది.

''హు'' నిట్టూరుస్తూ వెనుతిరిగాడు.

★★★

భళ్ళున తూరుపు తలుపులు తెరుచుకున్నాయి.

నెమ్మదిగా కనులు తెరిచాడు అతడు.

కిటికీలోంచి ఏటవాలుగా పడుతున్న బాలభానుడి తేజస్సు దోరగా చెంపల్ని నిమురుతుంటే ఇటుపక్కకి ఒత్తిగిల్లిపడుకున్నాడు.

ఎదురుగా టేబుల్‌పై రాధాకృష్ణుల రాసలీల విగ్రహం..

సూటిగా చూశాడు.

రాత్రి జరిగిన సంఘటన తెరలు తెరలుగా గుర్తొచ్చింది.

''గాడ్'' పెదవులు అస్పష్టంగా పలికాయి

ఉలిక్కిపాటుగా లేచి కూర్చున్నాడు.

రాత్రి తాగిన మత్తు మొత్తంగా దిగిపోయింది.

వివేకం వ్యక్తిత్వాన్ని వెక్కిరించసాగింది.

A జోక్స్

### దానం

''మా యింట్లో అందరికీ దానగుణం ఎక్కువ'' చెప్పింది రాణి.

''ఆహా..అలాగా'' అంది వాణి.

''మా తాతయ్య భూదానం చేశాట్ట''

''ఊ...''

''మా నాన్న అన్నదానం చేసేవాట్ట''

''మరి నువ్వో?''

''ఈమధ్యే నా బాయ్ ఫ్రెండ్ అడిగాడని గర్భాదానం చేశాను. అందుకే నాకిప్పుడు మూడో నెల'' దిగులుగా చెప్పింది రాణి.

**-ఎ.హేమంత** (హైదరాబాద్)


### ఎంతసేపు?


''ఏవండీ! ఎంతసేపూ ఆ రెండింటితో ఆడుకోడమేనా? లోపలికి దూర్చడం ఏమైనావుందా? త్వరగా దూర్చండి,''

''అబ్బా! ఇక నాకు ఓపిక లేదోయ్, ఇందులో దూర్చడం నా వల్ల కాదు. నువ్వే మెల్లిగా దూర్చేసుకో''

''సర్లెండి! ఇటివ్వండి'' అంటూ భర్త చేతిలోని సూదీ దారాన్ని తీసుకుంది కవిత.

**-పల్లికల రాంబాబు** (దేవుపల్లి)




ఇక బయటికి వెళ్లాలనిపించలేదు. గిల్టీ ఫీలింగ్ అణువణువుని తోడేస్తుంటే బిగ్గరగా కళ్ళు మూసుకున్నాడు.

''టక్...టక్'' తలుపు శబ్దమైంది.

పాలవాడు అనుకుంటూ లేచి వెళ్ళి తలుపులు తీశాడు.

ఎదురుగా అపర్ణ!

బిత్తరపోయాడు. బిడియంగా తలవంచుకుంటూ నీళ్ళునమిలాడు.

''మైకం దిగిందా?'' అడగాల్సిన మాటే అడిగింది.

''అది...ఆ...అయాం...సారీ'' మాటలు పెగలట్లేదు అతడికి.

''ఓకే! ఇట్సాల్ రైట్! ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి...తాగుడు మనిషిని వశం చేసుకోవచ్చు. విచక్షణా జ్ఞానాన్ని తుడిచేయొచ్చు. అంతమాత్రాన ఏ మగాడూ తల్లిని పెళ్ళాం అనడు. ఈ జ్ఞానం మాత్రం తాగుడు తర్వాత కూడా మిగిలి వుంటుంది'' చెప్పి గిరుక్కున వెనుతిరిగి వెళ్ళిపోయింది.

ఏదో చెప్పాలన్నట్టుగా చేయిచాచి పిలవబోయాడు.

అతడి గొంతు పెగలకముందే ఆమె ఇంట్లోకి వెళ్ళి తలుపు వేసుకుంది.

★★★

రెండ్రోజుల తర్వాత ప్రభు వచ్చాడు.

ఆ రోజే సుధ కూడా పుట్టింటి నుంచి వచ్చేసింది.

జరిగిన సంఘటన అపర్ణ మనోహర్‌ల గుండెల్లోనే సమాధి అయిపోయినట్లుగా పరిస్థితులు చెబుతున్నాయి.

గొడవ అవుతుందేమోనని మనోహర్ ముందుగా భయపడ్డాడు. తీరా అపర్ణ వాలకం అతడి మనసుని పూరడించింది.

ఓ రోజు...

మనోహర్ ఆఫీస్‌కి వెళ్ళాడు. అపర్ణ తెల్సిన వాళ్ళింటికెళ్ళింది. సుధ ఇంట్లోనే వుంది. ప్రభు ఆరోజు ఆఫీస్‌కి వెళ్ళలేదు.

సరిగ్గా రెండుగంటలకి...

వెళ్ళి సుధని పిలిచాడు ప్రభు.

ఆమె ఏ అరమరికలు లేకుండా వచ్చింది.

''అపర్ణ లేదు. శ్రమ అనుకోకుండా ఎండుచేపల్ని వండి పెట్టండి'' అభ్యర్థనా పూర్వకంగా అడిగాడు.

''ఇవ్వండి''

తెచ్చి ఇచ్చాడు. ఆమె వంటింట్లోకి వెళ్ళి వండుతుంటే వెనకే వున్నాడు.

ఇంతలో బయట స్కూటర్ ఆగిన శబ్దమైంది.

''మనూ వచ్చినట్టున్నాడు'' అంటూ అక్కడే నిల్చున్నాడు ప్రభు.

ఎండుచేపల వాసనకి ఈలవేస్తూ లోపలికి వచ్చిన మనోహర్ వంటింటి గుమ్మం దగ్గరకి రాగానే ఆగిపోయాడు.

''ఆగిపోయావేం మనూ?'' చిన్నగా నవ్వాడు ప్రభు.

''ఏం...లేదు'' అదోరకంగా అంటూ లోపలికి వచ్చాడు.

ప్రభు బయటకి వెళ్ళాడు.

''వాడేం చేస్తున్నాడిక్కడ?'' ప్రభు వెళ్ళగానే అడిగాడు మనోహర్.

వెళ్తున్న వాడల్లా ఈ మాట విన్పించగానే ఆగిపోయాడు ప్రభు.

''ఏం లేదు. కూరవండించుకుంటున్నాడు'' చెప్పింది సుధ.

''వెధవ! ఆడవాళ్ళున్న ఇంట్లోకి ఎంత దర్జాగా వచ్చాడు..'' కసిగా తిట్టాడు మనోహర్.

''వస్తే రానీలే. ఇప్పుడేమయ్యిందని?'' సౌమ్యంగా అంది సుధ.

''హేట్సాఫ్ మిస్టర్ మనోహర్'' అంటూ లోపలికి వచ్చాడు ప్రభు.

ఇక్కడే వున్నావా అన్నట్టుగా నోరు తెరిచాడు మనోహర్. సుధ ఆశ్చర్యంగా చూస్తోంది.

''నీ పెళ్ళాం పవిత్రత మీద నీకెంత ప్రేమ? కేవలం నేను ఇంట్లోకి వచ్చినందుకే నన్ను దూషిస్తున్నావు! మరి నా పెళ్ళాం పాతివ్రత్యం మీద కూడా నాకూ ప్రేమే! ఈ విషయంలో నేను నిన్ను నిలువునా నరకాలి...'' అని ''చెల్లెమ్మా కూరలో కాస్త వుప్పు తక్కువెయ్యి'' చెప్పేసి బయటకి వెళ్ళిపోయాడు.


పిడుగు మీద పడ్డట్టుగా అదిరిపడ్డాడు మనోహర్.

ఏమీ అర్థంకాక భర్త ముఖంలోకి చూస్తూ నిలబడిపోయింది సుధ!

★

తంగెళ్ల శ్రీదేవి రెడ్డి
డాటరాఫ్ శ్రీనివాస్ రెడ్డి
ఆత్మకూరు-509 131
మహబూబ్‌నగర్ జిల్లా

## మారిన సౌందర్య?



ఆమధ్య చాలా చిత్రాల్లో కాస్త లావుగా కనిపించిన సౌందర్య ఇటీవల వచ్చిన చిరంజీవి చిత్రం 'చూడాలని వుంది' లో స్లిమ్ అయినట్టుగా కనిపించింది. ఈమాటే ఆమె దగ్గరంటే- 'అబ్బే! కొన్ని డ్రస్సుల వల్లా గెటప్పుల వల్లా అలా బొద్దుగా కనిపించి వుంటానేమో తప్ప నేనేం లావు కాలేదు ఎప్పుడూ..' అంటూ లావు కావడాన్ని ఒప్పుకోదు సౌందర్య. ఈమధ్య సౌందర్య సినిమాలు అంతగా విజయాన్ని సాధించ లేకపోవడం వల్లనేమో కాస్త రిజర్వ్‌డ్‌గా వుంటూ వస్తున్న ఆమెలో మార్పు వచ్చిందనీ, ఇప్పుడు చనువు తీసుకుని అందరితోనూ తెగ మాట్లాడేస్తోందని సినీ జనాలు తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతా కాలమహిమ!

-జె.ఎం.